


# మనం ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
సోమవారం | 28 | ఆగష్టు | 2023 | పేజీలు : 9


# కేసీఆర్ ప్రభుత్వానికి నూకలు చెల్లినయ్

- తెలంగాణలో కమలం వికసిస్తుంది...
- కేసీఆర్, ఓవైసితో కలిసే ప్రసక్తే లేదు
- రైతు గోస..భాజపా భరోసా' బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా





**ఖమ్మం, ఆగష్టు 27(మనం బ్యూరో) :** తెలంగాణలో కమలం వికసిస్తోందని, కేసీఆర్ సర్కార్‌కు నూకలు చెల్లాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఖమ్మంలో ఆదివారం సాయంత్రం జరిగిన రైతు గోస-భాజపా భరోసా' బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ సోనియా కుటుంబం కోసం, బిఆర్ఎస్ కల్వకుంట్ల కుటుంబం కోసం పని చేస్తున్నాయన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలానికి శ్రీరామనవమికి పాలకులు పట్టు వస్త్రాలు సమర్పించే సాంప్రదాయాన్ని కేసీఆర్ విస్మరించారని, కేసీఆర్ కారు భద్రాచలం వరకు వెళ్తుంది కాని ఆలయం వరకు వెళ్లదని అన్నారు. కేసీఆర్ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతుల్లో ఉంది. కేసీఆర్ గారూ...గుర్తు పెట్టుకోండి...ఇక మీ కారు భద్రాచలం వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. త్వరలోనే 8లో..

## నేడు మధిర నియోజకవర్గంలో
# పొంగులేటి పర్యటన

సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో కలిసి బైక్ ర్యాలీ

**కాంగ్రెస్‌లోకి భారీ చేరికలకు ఛాన్స్!**





**ఖమ్మం, ఆగష్టు 27(మనం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మధిర నియోజకవర్గంలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా మధ్యాహ్నం మూడున్నర గంటలకు సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం డీసీసీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, నియోజకవర్గ నాయకులు డాక్టర్ కోటా రాంబాబుతో కలిసి మధిర మండలంలోని ఆత్కూరు క్రాస్ రోడ్ నుంచి శ్రీరస్తు ఫంక్షన్ హాల్ వరకు జరిగే మోటర్ సైకిల్ ర్యాలీలో పాల్గొంటారు. అనంతరం శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో పాల్గొని ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తారు. కావున నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై బైక్ ర్యాలీతో పాటు చేరికల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# తప్పిదాలు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలి
## ఓటరు నమోదు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 27(మనం బ్యూరో):** జిల్లాలో ఎలాంటి తప్పిదాలు లేని, సరైన తుది ఓటరు జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ స్థానిక జిల్లా అటవీ అధికారి, నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కేంద్రంలో తన ఓటు ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఫారాలు స్వీకరించింది, ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది, పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నది, ఎంత మంది 18-19 వయస్సు గల ఓటర్లు ఉన్నది, ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది అడిగి తెలుసుకున్నారు. సెక్టార్ అధికారులు తమ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించే సానిటేషన్ వాహనాల ద్వారా స్పెషల్ క్యాంపెయిన్ డే ను గురించి ప్రజలకు తెలియజేసేలా వాయిస్ సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు. స్పెషల్ క్యాంపెయిన్ డే లు నిర్వహించే చోట బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాలో ఫోటో, ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని ఫామ్-8 ద్వారా ఓటర్లతో నమోదు చేయించేలా బిఎల్ఓ లు చర్యలు చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ రిజిస్టర్, ఓటర్ల నమోదు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. అక్టోబర్ 1, 2023 నాటికీ 18 సంవత్సరాలు నిండిబోయే వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 2, 3 తేదీల్లో పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ హార్డ్ కాపీ, అన్ని రకాల ఫారాలతో అందుబాటులో ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని 8లో..

## ఇమ్మడి సత్యంకు విజయ బాయి నివాళి

**కారేపల్లి, ఆగస్టు 27 (మనం న్యూస్)** ;కాంగ్రెస్ పార్టీ సింగరేణి గ్రామ శాఖ నాయకులు ఇమ్మడి సీతారాములు తండ్రి ఇమ్మడి సత్యం అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోతు విజయా బాయి ఆదివారం కారేపల్లి లోని ఇమ్మడి సత్యం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు. సింగరేణి ఎంపీటీసీ-1 ఇమ్మడి రమాదేవి, మల్లెల నాగేశ్వరావు, షేక్ మజీద్ పాషా (షేరు), యస్ కే సైదులు. ఆదేర్ల ఉపేందర్, హేమ్లా నాయక్, మల్లేష్ యాదవ్, పాలిక లింగయ్య, చెవుల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి, భట్టి సమక్షంలో నేడు కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**మధిర,ఆగస్టు27(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నాయకులు మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క మరియు తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ వైస్ చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సోమవారం సాయంత్రం 4.30 ని..లకు మధిర శ్రీరాస్తు ఫంక్షన్ హాల్ వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు సూరం శెట్టి కిషోర్ తెలియజేశారు.ఈ సభలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు మండలాల నుంచి ఆరు 6000 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు. అట్టి సభకు సంబంధించిన సభా స్థలాన్ని ఆదివారం పరిశీలించి, సోమవారం జరగబోయే సభకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలి అని కోరారు. జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులుసూరంశెట్టి కిషోర్, మధిర



మున్సిపల్ కౌన్సిలర్ కోనాధని కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మండల నాయకులు నిడమనూరు వంశీ, దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ,, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య సభ స్థలాన్ని పరిశీలించినారు.

## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

**కారేపల్లి ఆగస్టు 27 (మనం న్యూస్) :** ప్రజల కోసం పోరాడుతున్న వారిని ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యకమని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. ఖమ్మంలో అమిత్యా సభ నేపథ్యంలో కారేపల్లి పోలీస్ లు ఎమ్మెల్యే డెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్, ప్రగతిశీల మహిళా సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వై జానకి లను ఆదివారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ప్రజల కోసం ఉద్యమాలు చేస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా రాజకీయ పార్టీలో పని చేస్తున్న వారిని ఇలా అరెస్టు చేయడం అధికార పార్టీకి తగదన్నారు. ప్రజా వ్యతిరేక పాలన మానుకొని ప్రజా రంజక పాలన చేయాలని అన్నారు. దేశంలో మోడీ అనుసరిస్తున్న విధానాలతో అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు



## రైతును హత్య చేసిన నిందితులపై చర్యలేవి..?

### నిందితులని తెలిసినా పట్టించుకోని పోలీసులు
### కుటుంబ సభ్యుల ఆవేదన

**తిరుమలాయపాలెం, ఆగస్టు 27 (మనం న్యూస్) :** మండల పరిధిలోని మేకల తండా గ్రామపంచాయతీ శివారు కుక్కలతండా గ్రామానికి చెందిన రైతును అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు భూ వివాదంలో అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో గత నెల 29న చనిపోయాడు. కుక్కల తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ కేశ్యా కి నలుగురు కుమారులు. కాగా తన తండ్రి ద్వారా వచ్చిన సుమారు 25 ఎకరాల భూమిని ఇద్దరు అన్నలు భూమిని ఉంచుకొని రిజిస్ట్రేషన్ చేయించుకొని మిగతా ఇద్దరికీ పంచకుండా కాలయాపన చేస్తున్నారు. బద్రు కుమారులు ఎదగడంతో మన తాతగారు రావాల్సిన ఆస్తిని మనకెందుకు ఇవ్వట్లేదని సదరు వ్యక్తుల్ని అడగగా నిరాకరించటంతో ఘర్షణ ఏర్పడిది. బద్రుని సుమారు పదిమంది వ్యక్తులు తీవ్రంగా దాడి చేశారు. బద్రు చికిత్స పొందుతూ మృతి చెందడంతో బద్రు కుటుంబ సభ్యులు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించకుండా మూడు రోజులపాటు మృతదేహాన్ని ఇంటి ముందు పెట్టుకొని నిరసనకు దిగారు. ఈ క్రమంలో స్థానిక పోలీసులు బద్రు కుటుంబానికి న్యాయం చేస్తామని అతనికి భూమిని కొంత నగదును ఇప్పిస్తామని సెటిల్మెంట్లు చేసి బద్రు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కానీ ఇంతవరకు నిందితులు గ్రామంలో యదేచ్చగా తిరుగుతూ కుటుంబ సభ్యులను బెదిరిస్తూ మరొకరిని చంపుతామని ఏం చేయలేరని మాకు అధికార పార్టీ అండ ఉందని అంటున్నారని భద్రు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మా యందు దయవుంచి వారిని వెంటనే అరెస్టు చేసి న్యాయం చేయాలని బాధితులు కోరుకుంటున్నారు.



## కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ఓ బూటకం

### టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు చాట్ల పరశురాం

**కూసుమంచి ,ఆగస్టు 27 ( మనం న్యూస్ )** :కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని దేశాన్ని 60 ఏళ్ల పరిపాలించి ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం ఏం చర్యలు తీసుకున్నారు అని చాట్ల పరశురాం ప్రశ్నించారు. కేవలం అధికార దాహంతో మరోసారి ఎస్సీ ఎస్టీలను మోసం చేయటమే అని అన్నారు.రిజర్వేషన్ల పెంపు ఎస్సీ వర్గీకరణ వంటి అంశాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తాయి కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే మేం పరిష్కరిస్తామని చెప్పటం సిగ్గుచేటు అన్నారు .మరోసారి ఎస్సీ ఎస్టీలను మోసం చేయటమేనని తెలియజేశారు .వారి యొక్క మోసం మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఈ హామీలు ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతుందని తెలియజేశారు. రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీకి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అండగా నిలవాలని, అభివృద్ధి చేసే టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని తెలియజేశారు.



## అభివృద్ధి కోసం బిఆర్ఎస్‌లో చేరాము

### అవమానాలు ఎదుర్కొన్నాం...
### మళ్లీ కాంగ్రెస్‌లో చేరుతున్నాం : కోట విజయశాంతి వెంకటకృష్ణ దంపతులు

**మధిర,ఆగస్టు27(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండటంతో గ్రామ అభివృద్ధిని కాంక్షించి తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వీడి అందులో చేరామని ఆదివారం దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కోట విజయశాంతి వెంకట కృష్ణ దంపతులు తెలిపారు. మేము మోసపోయాం, అవమానాలు భరించాం,బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు మమ్ములను మనోవేదనకు గురిచేశాయి .దానికి తోడు పార్టీలోని వర్గాలను మదిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు సమన్వయ పరచ లేక పోయారని తెలిపారు. పార్టీఅంతర్గత కొమ్ములాటలో ఎంతోకాలంగా విసుగు చెందుతూన కూడా ప్రజా శ్రేయస్సు కోసం అవమానాలు భరిస్తూ వచ్చాం, ఇప్పటివరకు టిఆర్ఎస్ పార్టీలో కొనసాగే మాకు సభ్యత్వాలు ఉన్నాయి ఇక మీదట మేము ఈ పార్టీలో కొనసాగాలేమని నిర్ణయించుకొని టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నాం, గాడ్ ఫాదర్ లాంటి భట్టిని కాదని టిఆర్ఎస్ పార్టీలోకి చేరడం మేము చేసింది పెద్ద తప్పే దానికి శిక్షణ అనుభవించామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న9 నెలల కాలంలో మూడు కోట్ల రూపాయలతో దెందుకూరు గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి కానీ పది సంవత్సరాల్లో దెందుకూరు గ్రామ అభివృద్ధికి కేటాయించింది నిధులు కేవలం 53 లక్షల మాత్రమేనన్నారు. నా పైన నా కుటుంబం పైన అనేక అనుచితవ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులారా సొసైటీ ఎన్నికల అప్పుడు మేము కాంగ్రెస్ పార్టీలో పార్టీలో ఉంటే మీరే కావాలని మమ్మల్ని పిలిచి బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ చేసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తాము అవినీతిపరున్నైతే ఎలా పార్టీలో జాయిన్ చేసుకున్నారు?, మీతో ఉంటే మంచి వారం, మీ పార్టీ నుండి వెళ్ళిపోతే చెడ్డవారమవుతామా మీ అంతరాత్మకే తెలుస్తుంది, ఈ పరిస్థితి ఏదో ఒక రోజు మీకు వస్తుంది.మేము ఎటువంటి అవినీతికి పాల్పడలేదు, ఏమైనా ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు మేము రెడీ, నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాలనుండి తప్పుకుంటాము సవాల్ విసిరారు. మీరు నిరూపించలేక పోతే మీరు ,మీ నాయకుడు రాజకీయాలనుండి శాశ్వతంగా తప్పుకుంటారా అని ప్రశ్నించారు.



## ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయించడంతో రైతుల్లో హర్షం

**తిరువులాయపాలెం, జూలై 27 (మనం న్యూస్) :** మేడిపల్లి గ్రామంలో 100 కెవి ట్రాన్సార్మర్ ఫిట్ చేయడం జరిగింది డిబి కాలిపోయి ఇబ్బంది పడుతున్న రైతులు బచ్చోడు ఏఈ జిల్లా శంకర్ విషయం తెలిపారు. ఏఇ సకాలంలో స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఇప్పించారు. ఓవర్ లోడ్ కారణంగా ఇంకా కొత్త ట్రాన్సార్మర్ కావాలని అడగగానే వెంటనే స్పందించి 100 కేవి ట్రాన్సర్ ఇప్పించారు. వారికి గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మేడిద పల్లి గ్రామ సర్పంచ్ బండ్ల విజయ సురేష్ ఏఈ జిల్లా శంకర్ హెల్పర్ కిషోర్ కృష్ణ మరలమల్లారెడ్డి సత్తిరెడ్డి బండ్ల నాగయ్య ఎర్ర సీత లు మిగతా రైతులు పాల్గొన్నారు



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిడబ్ల్యుఓ



**ఏన్కూరు, ఆగస్టు 27(మనం న్యూస్):** ఏన్కూరులోని 110, 111, 112 పోలింగ్ కేంద్రాలను జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి టి సుమ ఆదివారం సందర్శించి, బూత్ స్థాయి అధికారుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డిడబ్ల్యుఓ మాట్లాడుతూ.. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల పూర్తి బాధ్యత బిఎల్ఓలదేనని తెలిపారు. ఎన్నికల విధుల్లో అంగన్వాడి టీచర్లు తప్పనిసరిగా హాజరవ్వాలన్నారు. ఎన్నికల విధులకు గైర్హాజరయ్యే వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకటమ్మ, బిఎల్ఓలు పి.శ్రీనివాస్, ఎం.అరుణ, వై.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కొండూరు సుధాకర్



**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 27 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి పట్టణం కిరణామర్చంట్ రోడ్ లో దోసపాటి అమరలింగేశ్వరరావు ఆర్యవైశ్య పెద్దలు, అయ్యప్పస్వామిగుడి అధ్యక్షులు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్. ఈ కార్యక్రమంలో కొత్తూరు కోటేశ్వరరావు , మందపాటి ముత్తారెడ్డి , పూర్ణచంద్ర రెడ్డి , రవీంద్ర రెడ్డి , మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 27 ( మనం న్యూస్ ) :**సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డోర్ టు డోర్ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా.. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరి క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఎల్ వెంకటేశ్వర్లుకు సన్మానం

**భద్రాచలం, ఆగస్టు 27( మనం న్యూస్):** ఆదివారం రోటరీ క్లబ్ రెగ్యులర్ వీక్లీ మీటింగ్ రూపా స్కూల్లో జరిగింది.భద్రాచలం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పి మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఆత్మ కమిటీ చైర్మన్ గా ప్రభుత్వంచే నియమించబడిన ఎల్ వెంకటేశ్వర్లుని భద్రాచలం రూప స్కూల్లో పూలదండ బొకే, శాలువా మెమొంట్ తో రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానం చేసినారు. ఈ సందర్భంగా ఎల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అగ్రికల్చర్, ఫిసికల్చర్,హార్టికల్చర్,సెరికల్చర్, పాడి పశువులు రైతులకి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితులు అందేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ అవకాశం నాకు కల్పించిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు రైతులకి ప్రభుత్వం నుండి కొత్త వంగడాలు కొత్త పరికరాలు ఇప్పిచ్చే కొత్త సాంకేతిక రంగాన్ని తెచ్చే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలంరోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమహాలక్ష్మి, ట్రజరర్ విద్యాసాగర్.ఇమ్మిడట్ పాస్ట్ ప్రెసిడెంట్ వసంతరావు ప్రెసిడంట్ ఎలక్ట్ బాలాజీ రావుపాస్ట్ ప్రెసిడెంట్స్, రాంబాబు గారు, రఫీ, మునికేసవ్, నాగేశ్వర రావు , సభ్యులు రవి కుమార్ సాని కొమ్మి శంకర్ రెడ్డిచలపతి రామకృష్ణాభద్రం పాష హరిప్రసన్నకుమార్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు




# టిఆర్ఎస్ బిజెపి రెండూ ఒకటే

### – టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు
### – అమిత్ షా సభకు ఆర్టీసీ బస్సులు పంపటంపై ఖండన



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 26 (మనంప్రతినిధి):** ఖమ్మంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు ఆర్టీసీ బస్సులు కేటాయించడంపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో టి పి సి సి సభ్యులు నాగ సీతారాములు కాంగ్రెస్ పార్టీ నాయకులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు ఎసిసి మాజీ అధ్యక్షులు, రాహుల్ గాంధీ జూలై 2 న ఖమ్మంలో సభ నిర్వహించిన సమయంలో, తెలంగాణ ప్రభుత్వం కావాలనే ఆర్టీసీ బస్సులను కాంగ్రెస్ పార్టీకి కేటాయించలేదని, ఆర్టీసీకి అద్దె నిమిత్తం, వారు చెప్పిన విధంగానే ఐదు కోట్ల రూపాయలకు పైగా ఇస్తామని తెలిపినప్పటికీ, బిఆర్ఎస్ ప్రభుత్వం పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై కక్ష కట్టి బస్సులను కేటాయించలేదని ఇది చాలా దారుణమైన విషయమని విమర్శించారు. ప్రతిరోజు బిజెపిని తీవ్రంగా విమర్శించే బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మంలో ఆదివారం జరుగిన అమిత్ షా సభకు బస్సులను కేటాయించడం చూస్తుంటే బిఆర్ఎస్ బిజెపి రెండు పార్టీలు ఒకటేనని అర్థమవుతుందని, బి ఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్టేనని ఈ సందర్భంగా నాగ సీతారాములు వ్యాఖ్యానించారు. పైకి మాత్రం బిఆర్ఎస్ బిజెపిలు బద్ధ శత్రువుల్లా నటిస్తూ, అంతర్గతంగా రెండు పార్టీలు ఒకటేనని ఈ సందర్భంగా బహిర్గతమవుతుందని నాగ సీతారాములు పేర్కొన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ తన బిడ్డ కల్వకుంట్ల కవిత మద్యం కేసుల్లో ఇరుక్కున్న సందర్భంలో, ఆమెను కేసు నుండి బయట పడేసేందుకు బిజెపితో చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని, ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలకు, ప్రజలను వెళ్ళనీయకుండా అనేక అడ్డంకులు సృష్టించి సభలను ఫెయిల్ అయ్యేలా చేయాలని ఎన్నో కుట్రలు పన్నారని, అయినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలను విజయవంతం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల కొత్తగూడెంలో పర్యటించిన సందర్భంలో, కొత్తగూడెం మున్సిపాలిటీలో ఫ్లెక్సీలు పెట్టుకుంటే ఇక్కడి పాలకులు హడావిడిగా ఫ్లెక్సీలను తొలగించారని, స్థానిక ఎమ్మెల్యే సభల సందర్భంగా, వందల వేల ఫ్లెక్సీలను కొత్తగూడెంలో పెడితే, వాటిని మాత్రం ఒక్కదాన్ని కూడా తొలగించలేదని నాగ సీతారాములు విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తూము చౌదరి, తాండ్ర నాగబాబు, కనకరాజు ,మారెడ్ల నరసింహారెడ్డి ,దుర్గారాశి సతీష్, వనమా రాము, చిమట నాగేశ్వరావు, వెంకటేష్ ,మహేష్, కల్లూరి సంపత్ ,వాంకుడోత్ రవి, రాము ,కళ్యాణ్ ,తదితరులు పాల్గొన్నారు

# మనుబోతుల గోపి చిరస్మరణీయుడు

### – నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 27 (మనం ప్రతినిధి):** కేసిఓఏ క్లబ్ లో అమరజీవి మనుబోతుల కొమరయ్య తనయుడు, సింగరేణి కాలరీస్ కంపెనీ ఉద్యోగి ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్లో చీఫ్ ఇంజనీర్ గా పనిచేస్తూ ఇటీవల పరమపదించిన మనుబోతుల గోపి సంతాప సభ మాజీ కౌన్సిలర్, అడ్వకేట్ మనబోతుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మనబోతుల గోపి చిత్రపటానికి నాయకులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి పూలు జల్లి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. అనంతరం జరిగిన సంతాప సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష మాట్లాడుతూ కార్మిక వర్గ, సోషలిస్ట్ సిద్ధాంతాల కోసం పోరాడిన మనబోతుల కొమరయ్య గారి తనయుడుగా మనుభూతుల గోపి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ధన్యజీవి అని శ్రద్ధాంజలి గటించారు... సంతాప సభలకు హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ వైయిస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ మరియు బి. ఆర్ .ఎస్. జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు మచ్చా శ్రీనివాసరావు, తదితరులు మాట్లాడుతూ మనుబోతుల గోపి మంచికి మారుపేరని తండ్రి కోమరయ్య ఆశయాల సాధన కోసం తన వంతు కృషి సాగించారని ప్రజాసేవలో నిరంతరం కొనసాగాడని కొనియాడారు... ఈ సంతాప సభలో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాశి వెంకన్న., వై. శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, ఐ. ఏ. ఎల్. రాష్ట్ర నాయకులు కోటంరాజు, చంద్రగిరి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు.. గోపి సతీమణి ప్రముఖక వైద్య నిపుణురాలు డాక్టర్ మనుబోతుల శైలజ, కౌన్సిలర్లు పరమేష్ యాదవ్, బోయిన విజయకుమార్, వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నేతలు కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొని సంతాపాన్ని సానుతాపాన్ని తెలియజేశారు.

# జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోండి

### మణుగూరు జె ఎం ఫ్ సి కోర్డు మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు



**మణుగూరు, ఆగష్టు 27 (మనం న్యూస్) :** మణుగూరు ప్రదమ శ్రేణి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మెజిస్ట్రేట్ ఏం వెకంటేశ్వర్లు అన్నారు. కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు ఆదియోగం మోపిన కేసుల్లో రాజ్ పడదగిన కేసులు రాజీ పడవచ్చన్నారు. అదే విధంగా మనోవర్తి, గృహహించే, చెక్ బౌన్స్ కేసులు ప్రైవేటు ఫిర్యాదులు కౌంటర్ కేసుల్లో రాజీ పడి తమ విలువైన సమయాన్ని కాపాడుకోవాలన్నారు. రాజీపడాలనుకున్న కక్షిదారులు వారి న్యాయవాదులును, స్థానిక పోలీసులను సంప్రదించి రాజి పడాలన్నారు. ఈ మేరకు అసోసియేషన్ న్యాయవాదులు గధిదారులకు సహకరించి కేసుల పరిష్కారానికి సహకరించాలన్నారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యకుడు మేదరమెట్ల శ్రీనివాస్. న్యాయవాదులు కుర్మ విజయ్, సర్వేశ్వరరావు, వెలసాల శైలజ, పాశం భాస్కర్, సావిత్ర,సంధ్య, మధుసూదని ,రుద్ర వెంకట్ , వాసవీ తదితరులు పాల్గొన్నారు.

# అహోబిల మఠంకు ఫ్రిజ్ వితరణ



**భద్రాచలం,ఆగస్టు 27( మనం న్యూస్):** భద్రాచలంలో ఉన్న అహోబిల మఠం నారసింహ స్వామి దేవాలయం వారు నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమానికి పాలవుత్పతులు నిల్వచేయడానికి ఫ్రిజ్ అవసరం ఉన్నదని తెలుసుకొని ప్రముఖ పర్యావరణ ప్రేమికులు లయన్ డా: గోళ్ళ భూపతి రావు, మంజుల కుమారుడు డా.గోళ్ళ. వరుణ్ కుమార్ యూఎస్ ఏ కుమార్తె స్వప్న కెనడా, మనుమరాళ్లు జ్యోషిక,తరుణికలు వాల్టాస్ ఫ్రిజ్ ను అహోబిలం మట్టం నిర్వాహకులు కృష్ణ చైతన్య స్వామి కి అందచేశారు. ఈ సందర్బంగా డా: వరుణ్ కుమార్ మాట్లాడుతూ అన్నిటి కన్నా గొప్ప దానం అన్న దానం అటువంటి కార్యక్రమనికి చేయూత నివ్వడం ఆనందంగా ఉందని చెప్పారు. మా నాన్న లాగే నేను కూడా భద్రాచలం లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని, అహోబిలం మట్టానికి కూడా నా సహాయ సహకారాలు తప్పక అందిస్తానని తెలియ చేసారు. వీరి తో పాటు గ్రీన్ భద్రాద్రి గౌరవ అధ్యక్షులు లయన్ డా: గోళ్ళ భూపతి రావు, పాల్గొన్నారు.

# బిజెపి సభకు తరలిన శ్రేణులు



**అన్నపరెడ్డిపలి, ఆగస్టు 27(మనం న్యూస్):** అన్నపురెడ్డిపల్లి మండలం నుంచి ఖమ్మం లో జరగబోయే రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమానికి అన్నపురెడ్డిపల్లి మండల బిజెపి ఓబీసీ అధ్యక్షుడు జుబ్బూరు రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలోకదిలి వెళ్లారు. ఈ సందర్బంగా జుబ్బూరి రమేష్ మాట్లాడుతూ బిజెపి రైతు భరోసా మహాసభకు అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు వెళ్తున్నారని. రానున్న రోజుల్లో దేశంలో బిజెపి పాలన రావడం ఖాయమని. బిజెపి దేశాన్ని ఏలడానికి ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల్లా పనిచేసి. బిజెపి అధికారంలో రావడానికి కృషి చేస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ రైతులకు చేసిన మేలు ఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో రాష్ట్ర ప్రభుత్వం తమ పేరును వాడుకొని పరిపాలన సాగిస్తుందని అన్నారు. దీనికి చరమగీతం పాడడానికి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని. వచ్చే అసెంబ్లీ ఎలక్షన్లో బీజేపీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు వెంకటరెడ్డి. చెన్నం అప్పారావు, బల్లె పోగు సాంబయ్య, లంక నాగు,గరిక కృష్ణ, గరిక లక్ష్మి, పోతిని వెంకటేష్, జబ్బూరి చిన్న వెంకటేశ్వర్లు, రాజమల్లు, సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల స్వైరవిహారం

## బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలు



**పినపాక, ఆగష్టు 27(మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ.బయ్యారం లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ పోతిరెడ్డిపల్లి గ్రామం వద్ద కుక్కలు వెంబడించడంతో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తులు కింద పడడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. బయ్యారం వచ్చి మణుగూరు మండలానికి చెందిన మరియమ్మ, దేవరాజు అనే ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. దేవరాజు అనే వ్యక్తికి చేయి చేయి విరిగింది. వెంటనే అటుగా వెళుతున్న పినపాక తాసిల్దార్, ఆర్ ఐ బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు పొంగులేటి అభిమాని ఉడుముల రవీందర్ రెడ్డి వెంటనే స్పందించి 108 కు సమాచారం అందించి బాధితులను 108 సహాయంతో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో చికిత్స నిమిత్తం మణుగూరు ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా యువత చేరిక



**భద్రాచలం, ఆగస్టు 27 (మనం న్యూస్):** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బలబద్రి మణికంత నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో 100 యువకులు చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యువకులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగ సతీష్ లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

# నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తేజేశ్వర్ రెడ్డి కి సన్మానం



**బూర్గంపహాడ్, ఆగస్టు 27 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోహరంపల్లి బంజర్ గ్రామం కు చెందిన మేడం కళావతి ,తిరిపాలరెడ్డి పెద్ద కుమారుడు తేజేశ్వర్ రెడ్డి ఇటీవల విడుదలైన ఎస్ ఐ ఫలితాలలో సివిల్ ఎస్ఐ గా ఉద్యోగం సాధించిన సందర్బంగా మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మా నించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ,స్థానిక సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ ,మండల తహాశీల్దార్ కే రాజారావు , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ట్రస్ట్ ఛైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి మాట్లాడుతూ తేజేశ్వర్ రెడ్డి నాన్న (తిరిపాల రెడ్డి) తేజేశ్వర్ రెడ్డి చిన్నతనం లోనే దురదష్టవశాత్తూ రోడ్డు ప్రమాదం లో మరణించడం ఎంతో బాధాకరమైన విషయం అయినప్పటికీ కళావతి తన మనో ధైర్యాన్ని కోల్పోకుండా ఆమె ఇద్దరూ కుమారులకు ఎలాంటి లోటు రానివ్వకుండా బాగా చదివించి ఈ రోజు ఈ స్థాయికి తీసుకువచ్చారని ప్రత్యేక అభినందనలు తెలిపారు. తేజేశ్వర్ రెడ్డి తన వృత్తి పట్ల అంకితభావం తో పనిచేస్తూ ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు కైపు సుబ్బిరామి రెడ్డి, దామోదర్ రెడ్డి,జేడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోధ్యాయులు కొండ్రు వెంకటేశ్వర్లు,స్థానిక సొసైటీ డైరెక్టర్ బి రామ కొండా రెడ్డి ,పరివర్తన సేవా సమితి అధ్యక్షులు కామిరెడ్డి నాగిరెడ్డి,ట్రస్ట్ వైస్ ఛైర్మన్ చింతా అంకిరెడ్డి , గ్రామ పెద్దలు గాదె నర్సిరెడ్డి ,మాజీ ఎంపిటిసి సభ్యులు చేతుల వీర్రాజు ,యన్నం వెంకటేశ్వర్లు,పంచాయితీ సెక్రటరీ భవాని,మాజీ సొసైటీ డైరెక్టర్ కైపు నాగిరెడ్డి,ట్రస్ట్ సభ్యులు ఐ వి రాజేష్,జింకల రాంగోపాల్ రెడ్డి, పేరం రామిరెడ్డి, ఆవుల శివనాగిరెడ్డి, సంకా సురేష్,కైపు రమేష్ రెడ్డి,బత్తుల మల్లీశ్వరి,ఇండ్ల సౌజన్య,వార్డు సభ్యులు కె పద్మ,రామలక్ష్మి , రొండా పుల్లారెడ్డి, సీతారామి రెడ్డి,మరియు గ్రామ పెద్దలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇల్లందు సింగరేణి ఎలక్ట్రికల్ సేఫ్టీ పై అవగాహన



**ఇల్లందు ఆగస్టు 27 (మనం న్యూస్) :** ఇల్లందు ఏరియాలో వై.సీ.ఓ.ఏ క్లబ్ నందు ఎలక్ట్రికల్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎలక్ట్రిషన్లు,ఎలక్ట్రికల్ సూపర్వైజర్లు,ఎలక్ట్రికల్ ఇంజనీర్స్,మైన్ సేఫ్టీ ఆఫీసర్స్, మైన్ మేనేజర్స్, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ తో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జి.యం జాన్ ఆనంద్ హాజరైనారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గనులలో విద్యుత్ పరకారాలపై పని చేసేటప్పుడు ముందుగా షట్ డౌన్ చేసి న తర్వాతనే పనిని మొదలు పెట్టాలని,ఎస్.ఓ.పి ను పాటించి లాగ్ అవుట్ ట్యాగ్ అవుట్ సిస్టం పాటించాలని,ఐడిల్ కేబుల్ లను గుర్తించి తొలగించాలని ఈ విధంగా పనిచేసినట్లైతే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని తెలిపారు. తదుపరి ఎలక్ట్రికల్ ఇంజనీర్లు తమ గనులలో నిర్వహించే రక్షణ పరమైన చర్యల గురించి పవర్ పాయింట్ ద్వారా అందరికీ వివరించారు.ఈ కార్యక్రమంలో జిఎం (ఇయం) ప్రభాకర్ రావు,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ,పంజాలశ్రీనివాసరావు,ఏ.జి.ఎం(ఐ.డి ) యం.గిరిధరరావు, డిజియం విజయభాస్కర్,ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్,డీజీఎం వర్క్ షాప్ విజయ శేఖర్ బాబు,ప్రాజెక్ట్ ఇంజనీర్లు శివశంకర్,చిన్నయ్య,సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్ ఇతర అధికారులు ఎలక్ట్రికల్ సూపర్వైజర్లు,ఎలక్ట్రిషన్లు తదితరులుపాల్గొన్నారు...

**ఉద్యోగవిరమణ చేస్తున్న జి.యం (ఇయం)లకు సన్మానం..**

సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పొరేట్ నందు జి.యం(ఇయం) వర్క్ షాప్స్ ఎనర్జీ మేనేజ్ మేంట్ నేతి నాగేశ్వరరావు ఇల్లందు ఏరియా జి.యం(ఇయం) ప్రభాకర్ రావు, జె.టి.ఓ నాగేశ్వరరావు వారు సింగరేణి సంస్థ నందు వివిధ హోదాలలో పని చేసి ఈ నెలలో పదవి విరమణ చేయనున్న సందర్భంగా వారిని ఏరియా వర్క్ షాప్ అధికారులు ఉద్యోగులు ఏరియా వర్క్ షాప్ నందు ఘనంగా సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. తదుపరి వారికీ ఇల్లందు ఏరియా లోని జియం కార్యాలయం నందు జి.యం. జాన్ ఆనంద్ ఏరియా ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఏరియా జి.యం. మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థ లో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జి.యం(ఇయం) ప్రభాకర్ రావు, ఏ.జి.ఎం(ఐ.డి) యం.గిరిధరరావు, డిజియం విజయ భాస్కర్, డిజియం(వర్క్ షాప్) విజయ శేకర్ బాబు, డిజియం(సర్వే) బాలాజీ నాయుడు ఇతర అధికారులు పూర్ణ చందర్, చిన్నయ్య, క్రిస్టపర్, పవన్ కుమార్, వీర నాయక్, నాగేశ్వరరావు, డా.మల్ల రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆలయం పున ప్రారంభం



**బూర్గంపహాడ్, ఆగస్టు 27 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామం లో నూతనంగా పునర్ నిర్మించిన ముత్యాలమ్మతల్లి ఆలయాన్ని ఆదివారం ప్రారంభించారు.తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆలయ ప్రారంభం చేశారు. అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వహించిన హోమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ముత్యాలమ్మ అమ్మవారికి మొక్కుకున్నారు.ప్రారంభం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఆలయ నిర్మాణానికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ ఆధ్వర్యంలో చేయూతనందించారు.ఈ సందర్బంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు. కార్యక్రమంలో వల్లూరిపల్లి వంశీకృష్ణ విజయరేణుక దంపతులు, సర్పంచి కొర్సా లక్ష్మి, గ్రామస్థులు మాడపాటి ప్రకాష్, ఇరుగు నరసింహారావు, ఇరుగు వెంకటేశ్వర్లు, కాకాటి వెంకటేశ్వర్లు, తేలూరి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా బహిరంగ సభకు తరలిన బిజెపి శ్రేణులు

**బూర్గంపహాడ్, ఆగస్టు 27 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలం కోయగూడెం గ్రామ పంచాయతీ నుండి ఖమ్మంలో జరుగుతున్న అమిత్ షా బహిరంగం సభకు భారతీయ జనతా పార్టీ బూర్గంపహాడ్ మండలం ప్రధాన కార్యదర్శి కోడె బోయిన రవి పటేల్ నాయక్ ఆధ్వర్యంలో 100 మంది కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వున్నాయని భారత జనతా పార్టీ దేశా అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన దేశానికే గర్వకారణంమినీఆయన అన్నారు.రాబోయే కేంద్ర ఎన్నికలలో భారత జనతా పార్టీ గెలిస్తూౌదని ధీమా వ్యక్తం చేశారు.



# కార్మికులకు నివాళులర్పించిన కాపు కృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 27 (మనంప్రతినిధి) :** జీకే ఓసి లో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ గుండాల ప్రభాకర్ మరియు పివికే5 లో పనిచేస్తున్న ఫ్యాన్ ఆపరేటర్ నరసయ్య హార్ట్ స్ట్రోక్ తో చనిపోయారు. మరణ వార్త తెలుసుకున్న టీబీజీకేఎస్11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ వారి ఇంటికి వెళ్లి ప్రభాకర్, నర్సయ్యల భౌతిక దేహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఆయన వెంట సెంట్రల్ కమిటీ సభ్యులు మురాద్, జిఎం స్ట్రక్చర్ కమిటీ సభ్యులు జోసెఫ్, ఫిట్ సెక్రటరీ చిలకరాజయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రామ్ సింగ్, అశోక్, తాతారావు, జాడి ప్రసాద్, మందా రవికుమార్, శ్రీనివాస్, వల్లాల రాయలింగు, గురు స్వామి, రాంచందర్,రామారావు, డాంగే, భాస్కర్, రవి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా నవజాత శిశువులకు దుస్తులు పంపిణీ

**భద్రాచలం,ఆగస్టు 27( మనం న్యూస్ ):** ఏజెన్సీ ప్రాంతంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివి ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ, పట్టణ ఎస్ఐ మధు ప్రసాద్ పేర్కొన్నారు. మదర్ థెరిస్సా 113వ జయంతి సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాలలోని బాలింత వార్డులోని నవజాత శిశువులకు ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ, ఎట్టణ ఎస్ఐ మధు ప్రసాద్, గైనకాలజిస్ట్ నవ్య ల చేతులు మీదుగా ఒక్కొక్క నవజాత శిశువుకు రెండు జతలు చొప్పున దుస్తులు 30 మంది బాలింతలకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడో యుగోస్లేవియా లో పుట్టి కలకత్తా మురికివాడలోని అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిస్సా అని కొనియాడారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలో మదర్ థెరిస్సా చేసిన సేవ స్ఫూర్తితో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరువలేనివని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి, సభ్యులు కోమటిరెడ్డి చైతన్య, లోచన్ , జయరాం , పార్థసారథి పాల్గొన్నారు.



# నూతన తహశీల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు

**కరకగూడెం, ఆగస్టు 27 (మనం న్యూస్):** కరకగూడెం మండలం నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన నరేష్ ను కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సిరి శెట్టి కమలాకర్, ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువుతో సన్మానించి వారికి అభినందనలు తెలిపారు. తాసిల్దార్ కలిసిన వారిలో చందా నాగేశ్వరరావు కోర గట్ల విశ్వనాథం , ధనుంజయ్, పాయం లక్ష్మినారాయణ, వీసం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.







# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**అశ్వాపురం, ఆగస్టు 27 (మనం న్యూస్):** ప్రభుత్వ విప్ పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు అశ్వాపురం మండలం జగ్గారం గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం ఎంపీపీ వీరభద్రం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ పంపిణీ చేశారు..సుజాతకి 18,000, స్వరూపకి 20,000 రూపాయల చెక్కులను వారి ఇంటికి వెళ్లి అందచేశారు. ఈ సందర్భంగా కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ పేదప్రజల ఆరోగ్యం పట్ల తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృత నిశ్చయంతో పని చేస్తుందని,ఆరోగ్య శ్రీ పథకం ద్వారా లబ్ధి పొందనిలేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా కెసిఆర్ ఆదుకోవడం ఎంతో అనందం గా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు ఈదర సత్యనారాయణ,సూదిరెడ్డి గోపి రెడ్డి,జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు,చిలక వెంకటరమయ్య, నియోజకవర్గం యువజన విభాగం ఉప అధ్యక్షులు లంకెల రమేష్,కంసాని సత్యనారాయణ, డి జాన్ సైయ్యద్,పేర్ల సహాదేవ్,తదితరలు పాల్గొన్నారు.



# అన్నపురెడ్డిపల్లి మండలంలో జారే ఆదినారాయణ పర్యటన

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 27(మనం న్యూస్):** మండలంలోని రాజాపూరం గ్రామంలో పుచ్చకాయ శ్రీనివాసరెడ్డి, భీమరెడ్డి కృష్ణారెడ్డి, అనారోగ్యంతో బాధపడుతు హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ పరామర్శించారు. అలాగే అదే గ్రామంలో దేశి రెడ్డి చెన్నారెడ్డి, దశ దిన కార్యానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి గటించారు.పెంట్లం గ్రామంలో, రాచకొండ శ్రీనివాసరావు, గృహప్రవేశం,కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో,పర్సా వెంకట్, మాజీ ఎంపీటీసీ భీమి రెడ్డి, వెంకటరామి రెడ్డి, దుబ్బాకుల రాము, పరాంకుశం రాజ, లాలు, తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందులో 10 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు

## ప్రారంభించనున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఇల్లందు, ఆగస్టు 27 (మనం న్యూస్)** ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో ఆదివారం ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్ట్ 28వ తారీఖున ఇల్లందు కరెంట్ ఆఫీస్ ఏరియా నుండి లలితాపురం వరకు రెండు కిలోమీటర్ల మేర డివైడర్ తో పాటు ఇరువైపులా సైడ్ కాలువలు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి 10 కోట్ల రూపాయల నిధుల పనులను మంత్రి పువ్వాడ ప్రారంభించనున్నారని తెలిపారు. అనంతరం 16వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు అదేవిధంగా చిరకాలంగా ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న ఇల్లందు సాటిలైట్ మినీ బస్ డిపో ను ప్రారంభించనున్నారని ఈ కార్యక్రమాలలో బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిచూర్ వెంకటేశ్వర్లు మనోహర్ తివాడి కెవి కృష్ణారావు శ్రీకాంత్ గిన్నారపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రతిపాదాల పుస్తకం ఆవిష్కరణ

**మణుగూరు, ఆగస్టు 27 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా ఎస్ డబ్ల్యు ఎఫ్ అధ్యక్షులు బి రాంబాబు చేతుల మీదుగా ఖమ్మం డిపో వద్ద సాయంత్రం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ లో విలీనం అయ్యి మూడు సంవత్సరాలు అయినది అక్కడ ఉద్యోగస్తుల వేతనాలు, గ్రాడ్యుటీ ,ఉద్యోగ భద్రత, పెన్షన్ ,పనిగంటలు ,మెడికల్ సౌకర్యాలు ఇలా అనేక సమస్యలపై ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర బృందం అధ్యయనం చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగస్తులకు ఏమి సౌకర్యాలు వచ్చినాయి ఏమి కోల్పోయారో తెలంగాణలో ఆర్టీసీ ఉద్యోగస్తులు అవి కోల్పోకుండా , మంచి ప్రతిపాదనలు తయారు చేసి విలీన కమిటీకి , మేనేజింగ్ డైరెక్టర్ కి ,చైర్మన్ కి, వినతి పత్రాలు ఇచ్చి మొత్తం ఉద్యోగులకు తెలియపరిచేందుకు అట్టి ప్రతిపాదనలు పుస్తక రూపంలో తీసుకురావడం జరిగిందని అన్నారు ప్రతి ఉద్యోగి పుస్తకాన్ని అధ్యయనం చేసి ఇంకా ఏమైనా సూచనలు ఉంటే డిపో కమిటీకి తెలియజేయాలని కోరారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ మంచి కృషిచేసి రాష్ట్రవ్యాప్తంగా బుక్ లెట్స్ వేసినారు దానిలో భాగంగా మణుగూరు డిపో వద్ద పుస్తకావిష్కరణ జరిగిన వెంటనే గ్యారేజీ ,ఎర్నింగ్ సెక్షన్, సెక్యూరిటీ సిబ్బంది, అందరికీ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం డివిజనల్ కార్యదర్శి గద్దల శీను మండల కార్యదర్శి పి.నరసింహారావు మణుగూరు డిపో కార్యదర్శి కె.వి.రామరావు, డిపో అధ్యక్షులు టీ . సుధాకర్,సల్లీ,రవి,సురేష్, ఆర్ ఎన్ రావు,ప్రతప్, నరసింహ రావు, పాల్గొన్నారు



# దాసరి గడ్డలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

## బోనమెత్తిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి

**ఇల్లందు, ఆగస్టు 27 (మనం న్యూస్):** ఇల్లందు పురపాలక సంఘం పరిధిలోని 19 వ వార్డు లో ఆదివారం శ్రావణ మాసపు బోనాల కార్యక్రమాన్ని దాసరి గడ్డ ప్రాంత ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించుకున్నారు ఉదయం నుండి ఒక పొద్దు ఉండి అమ్మవారి బోనాలు ముక్కు తీర్చుకునే వరకు ఒక పొద్దులో ఉండి ఈ వేడుకలు నిర్వహించుకోవడం గత కొంతకాలంగా జరుగుతున్న వేడుక. వేడుకల్లో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు. పాల్గొని బోనం ఇచ్చారు .దాసరి గడ్డ నుండి పోచమ్మ తల్లి గుడి వరకు ఆటపాటలతో డీజే సప్పుడులతో వార్డు ప్రజలు తరలివచ్చారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ నాపై మీరు చూపిన అభిమానం వినలేనిదని మీ ప్రేమ ఆప్యాయతలు ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు వార్డుని సాధ్యమైనంత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పోచమ్మ తల్లి వార్డుపైన కృప చూపాలని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో లాల్ సింగ్, శివాజీ, వెంకట్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ .జి .రవి పర్యటన



**ఇల్లందు, ఆగస్టు 27 (మనం న్యూస్):** మండలంలోని చల్లసముద్రం గ్రామపంచాయతీలో ఆదివారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్. జి .రవి. నిర్వహిచారు. ఈ సందర్భంగా వారు చల్లసముద్రం గ్రామపంచాయతీలో ప్రతి గడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై వారికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ప్రకటించిన మేలును గురించిన (డిక్లరేషన్ )సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ధరణి పోర్టల్ రద్దుచేసి పోడు భూములకు పట్టాల పంపిణీ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, చేయూత పథకం కిందవృద్ధులువికలాంగులు ,వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, డయాలసిస్ రోగులకు నెలకు 4000 రూపాయల పెన్షన్,తెల్ల కార్డున్న ప్రతి కుటుంబానికి 5 లక్షల వరకు అన్ని జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇల్లుల మంజూరు, ప్రతి పేద కుటుంబానికి 9 రకాల నిత్యావసర సరుకుల (రేషన్) పంపిణీ , నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు 25 వేల గౌరవ పెన్షన్, 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతీకి ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేత, కేజీ టు పీజీ ఉచిత విద్య , తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని వారు ప్రజలకు వివరించారు. రానున్న 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా పారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె.మోమిన్, యశ్వంత్, దొంతు బుచ్చయ్య,జయరాం ,వంశీ ,సంతోష్, ప్రదీప్ ,ఇల్లందు పట్టణ మాజీ కౌన్సిలర్ ధారావత్ కృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బిఎన్ గోపాల్, పసిక తిరుమల్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్,రవి , ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాషా పాల్గొన్నారు.

## అయ్యప్ప నగర్ లో కుక్కల వీర విహారం..



**పాల్వంచ, ఆగస్టు 27 (మనం న్యూస్):** పాల్వంచ మండలం మున్సిపాలిటీ ఏరియా పరిధిలోని అయ్యప్ప నగర్ లో వీధి కుక్కలు వీరవిహారం చేస్తున్నాయి. చిన్నపిల్లలు ముసలి వాళ్లు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రజలు వాపోతున్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి వీధి కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పల్లె పల్లెకు ఇందిరమ్మ బాటలో పాల్గొన్న సున్నం నాగమణి



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 27(మనం న్యూస్) :** మండలంలోని పాత బూర్గుడెం , మైబునగర్ గ్రామాలలో లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వనమా గాంధీ అధ్యక్షతన మలకలపల్లి జెడ్పీటిసి, టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ఆధ్వర్యంలో పల్లె పల్లెకు ఇందిరమ్మ బాట కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నేర వేరుస్తామని తెలిపారు. రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ, ఆడపిల్లలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి., వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.4 వేల పింఛన్, . ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల సాయం, పోడు సాగుదాలందరికి హక్కు పత్రాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో వెలసిన పాకలు

### అధికార కను సన్నుల్లోనే నిర్లక్ష్య వైఖరి

### కబ్జాకు గురైన భూమి పై పాత్రికేయుల హస్తం ఉన్నట్టు సమాచారం



**చర్ల, ఆగస్ట్ 27 ( మనం న్యూస్ ):** చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కబ్జా కోరల్లో చిక్కుకుంటున్నాయి .ఖాళీ స్థలం కనబడితే చాలు ఆ స్థలంలో ఒక పాక వేసి నాది అనిపించుకుని ఫెన్సింగ్ వేస్తున్నారు. కొందరు మాత్రం రెవెన్యూ , గ్రామ పంచాయతీ అధికారుల మద్దతుతోనే ప్రభుత్వ భూముల కబ్జాకు కబ్జాదారులు పాల్పడుతున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా చర్ల మండల కేంద్రంలోని సాయి నగర్, లక్ష్మీ కాలనీలలో 117 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో వరద బాధితులు ఇంటి స్థలాలకై పోరాటం చేస్తూ గుడిసెలు వేసుకుంటున్న క్రమంలో రెవెన్యూ అధికారులు ఆ భూమిని ఖాళీ చేయాలని పలుమార్లు హెచ్చరించిన విషయం విధితమే. అయితే రెవెన్యూ అధికారులకు ఈ కబ్జాలు కనపడలేదా అని . వారికి ఒక న్యాయం మాకు ఒక న్యాయమా అని వరద బాధితులు ప్రశ్నిస్తున్నారు. కాగా ఈ కబ్జా చేసిన ప్రభుత్వ భూములకు మేజర్ గ్రామపంచాయతీ వారు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడంతో వీటికి కరెంటు మీటర్లు కూడా మంజూరైనట్లుగా సమాచారం. అధికారుల అండదండలతోనే కొందరు అక్రమార్కులు తమకు ఇల్లు ఉండి కూడా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ మార్గంలో ఇంటి పన్ను పొంది ఆ తర్వాత ఆ స్థలాలను మరొకరికి అమ్ముకుంటున్నారు. కబ్జాదారులకు అండదండలు అందించే ప్రభుత్వ అధికారులకు ప్రతి ఏటా వరదలతో గోసపడుతున్న తమ బాధ కనిపించలేదా అని వరద బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో కొసమెరుపు ఏమిటంటే దశాబ్దాల కాలంగా ఇల్లే లేకుండా ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములకు ఇంటి పన్ను గ్రామపంచాయతీ అధికారులు ఎలా మంజూరు చేశారనేది మండల ప్రజలకు అంతుచిక్కని ప్రశ్న.

## జనసేన ఆధ్వర్యంలో ధర్నా

### రహదారిపై వరి నాటు వేసిన నాయకులు



**చర్ల, ఆగష్టు 27(మనం న్యూస్) :** ఎటపాక మండలం సీతంపేట చింతలగూడెం మధ్యలో రోడ్డు మొత్తం పాడవడంతో వచ్చి పోయే వాహనాలకు ఇబ్బంది కలుగుతు రోజు లారీలు అక్కడ రోడ్డుపై దిగబడి పోతున్నాయి. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు దానికి గాను జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. వినుత్నంగా జనసైనికులు రోడ్డుపై నాటు వేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణం ప్రభుత్వం చేపట్టాలని అధికారులు స్పందించాలని స్పందించకపోతే 15 రోజుల్లో చందాలు వసూలు చేసి అయినా జనసేన పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై ఉన్న గుంతలు పుడుస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు జి.వెంకట్ కొమ్ము వెంకట్ కుంజా అర్జున్ కె.వినయ్,ఎస్ కె.సాయి, కె వెంకటేష్,డి వంశీ, మాలోత్ శ్రీను, బి.వేణు,ఎల్ జగదీష్, ఎమ్,భార్గవ్ బి.సాయిచంద్, ఐ శ్రీహరి, వీరయ్య వి.విక్కీ బి.సాకేత్, బి శేఖర్,ఈ జానకి,టి శ్రీను, ఆర్. సత్తిబాబు, బి.వంశి, సురేష్,సాయి కిరణ్, అఖిల్,అభి, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# శరవేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు

### పాలేరులో బిఆర్ఎస్ అసన్మతి వర్గం ఆత్మీయ సమ్మేళనం

### పాలేరు మీదనే బిఆర్ఎస్, కాంగ్రెస్ అధిష్టానం ఫోకస్



**తిరుమలయపాలెం, ఆగస్టు 27 (మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గంలో శరవేగంగా రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. తిరుమలాయపాలెం మండలంలోని దమ్మాయిగూడెం సాయి గణేష్ ఫంక్షన్ నందు తుమ్మల వర్గీయులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వందలాదిమంది తుమ్మల అభిమానులు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో గెలిచి పాలేరులో వందల కోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి బీడు భూములకు సాగునీరు అందించేందుకు ఎంతో అఖండ దీక్షతో పని చేసిన తుమ్మల నాగేశ్వరరావుకు టికెట్ ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో సొంత పార్టీ వారే వెన్నుపోటు పొడిచి తుమ్మలను ఓడించారని, వారే ఇప్పుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెంట ఉన్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కందాళ కి అనుకూలంగా ఉండే అవకాశం ఉంద లేక తుమ్మల వర్గానికి అనుకూలంగా ఉండే అవకాశం ఉందా అన్న ప్రశ్న మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆల్ దాస్ ఆంజనేయులు కాకి వెంకటరెడ్డి కొవ్వూరి సత్తిరెడ్డి బానోత్ పంతులు నాయక్ నిమ్మల వెంకటరెడ్డి బానోత్ జగదీష్ పోలేపొంగు సాలయ్య సిరి గద్దె ఉపేందర్ మేకల తండా సర్పంచ్ బోడ హైమావతి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## జీవిఆర్ కు మదర్ థెరిస్సా అవార్డు

### – గోల్ మెడల్ ప్రదానం




**ఏన్కూరు, ఆగస్టు 26(మనం న్యూస్):** ఆరికాయలపాడు గ్రామ ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు విశేష సేవలను గుర్తించి న్యూ లైఫ్ థియలాజికల్ యూనివర్సిటీ నిర్వాహకులు మదర్ థెరిస్సా అవార్డును ప్రకటించి, గోల్ మెడల్ తో సన్మానించారు. శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల అవార్డుల కార్యక్రమంలో జిల్లా నుంచి గుడ్ల వెంకటేశ్వరరావును ఎంపిక చేశారు. ఈ మేరకు సినీ నటుడు, నిర్మాత గౌతమ్ రాజు, నటుడు గురుస్వామి, కడప వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, న్యూ లైఫ్ థియాలాజికల్ యూనివర్సిటీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ పి.జోసెఫ్, తెలంగాణ కోఆర్డినేటర్ ఎస్.కె పక్రుద్దీన్ చేతులు మీదుగా అవార్డును అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. తన సేవలను గుర్తించిన యూనివర్సిటీ నిర్వాహకులకు జీవిఆర్ ధన్యవాదాలు తెలిపారు. దీంతో జీవిఆర్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ షాక్ తో ఆపరేటర్ మృతి....

## విధులు నిర్వహిస్తూ ఉండగానే...



**పినపాక, ఆగష్టు 27(మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషను లో విద్యుత్ శాఖతో ఆపరేటర్ మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది.ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చర్ల మండలానికి చెందిన,కోత్తపల్లి రమేష్ ఏడూళ్ళ బయ్యారం, విద్యుత్ సబ్ స్టేషను లో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. సబ్ స్టేషను లోని యార్డ్ లో, ఫీడర్ అన్ చేస్తుండగా,ఒక్క సారిగా విద్యుత్ ప్రసరించడంతో,షాక్ గురయ్యాడు.వెంటనే గమనించిన విద్యుత్ సిబ్బంది పినపాక ప్రభుత్వ అసుపత్రికి వైద్యం కోసం తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు మెరగైన వైద్యం కోసం మణుగూరు ఏరియా అసుపత్రికి తీసుకువెళ్ళామని తెలిపారు.వెంటనే ప్రైవేటు వాహనంలో తీసుకు వెళ్ళారు.వైద్య పరీక్షలు నిర్వహించిన ఏరియా ఆసుపత్రి వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించిన జెసి రాంబాబు



**దమ్మపేట, ఆగష్టు 27(మనం న్యూస్):** దమ్మపేట గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను జెసి రాంబాబు తనిఖీ నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో జెసి రాంబాబు పోలింగ్ కేంద్రాలను తాసిల్దార్ మునాయిద్దీన్ తో కలిసి తనిఖీ నిర్వహించి తగు సూచనలు చేయడం జరిగింది అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద వర్షం వచ్చిన నీళ్ల లేకుండా నిల్వ లేకుండా చూసుకోవాలని అలాగే డెత్ ఓట్లు తొలగించాలని 70 80 సంవత్సరాలు దాటిన వాళ్లు ఓట్లు ఎన్ని ఉన్నాయని వివరాలుఅడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ఎవరైనా ఓటు లేని వారు ఓటు నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముజాహిద్ డిప్యూటీ తాసిల్దార్ భావన ఎంఈఓ కి సరి లక్ష్మి బి ఎల్ ఓ శాంతి దేవి తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

## --అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్



**కారేపల్లి రూరల్, ఆగస్టు 27 (మనం న్యూస్)**;అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. ప్రత్యేక ఓటు నమోదు క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో 57వ పోలింగ్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు కలిగి ఓటు నమోదు చేసుకోని వారందరూ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వంకాయలు సురేష్ కుమార్, చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, గిర్ధావర్ ఇస్లావత్ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురం పుణ్యక్షేత్రంలో రెండో రోజు ఘనంగా పవిత్రోత్సవం



**ఎర్రుపాలెం, ఆగస్ట్27(మనం న్యూస్):** ఎరుపాలెం మండలం జమలాపురం పుణ్యక్షేత్రం నందు పవిత్రోత్సవాలు రెండో రోజైనా ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి యాగశాల నందు పవిత్ర మాలలకు ధాన్యాదివాసము, పుష్పాదివాసము వంటి వైదికక్రియలతో పాటు పూజలు అందుకున్న పవిత్ర మాలలను స్వామివారి ఆలయంలోని మూలవరులకు ఉత్సవమూర్తులకు మరియు అన్ని ఉప ఆలయములలోని మూలవర్లకు పవిత్ర మాలల ధారణ చేశారు.అనంతరం యాగశాల నందు పురుష సూక్తహోమం, రుద్రహోమము, నవగ్రహ హోమము మరియు వాస్తు హోమము నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి , మాజీ ధర్మకర్త వెంకట జయదేవ శర్మ, ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, వేద పండితులు రామదాసు విజయకృష్ణ, అనంతశయన చారి, వసంత కుమార్ శర్మ, సాయి అభిలాష్, అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కె. విజయ కుమారి అర్చకులు సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా

## ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దివ్యాంగులతో సహపంక్తి భోజనం



**కల్లూరు టౌన్, ఆగస్ట్ 27(మనం న్యూస్):** దివ్యాంగులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించిందని సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. కల్లూరు మండలానికి చెందిన 1186 మంది దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3016/- రూపాయల నుంచి 4016/- రూపాయల పెంచిన పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలను కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడ దివ్యాంగుల పెన్షన్ రూ,, 4016/- రూపాయలు పెంచాలనే ఆలోచన చేయలేదన్నారు. కెసిఆర్ ఏ సంక్షేమ కార్యక్రమం పథకాలు అమలు చేసినా రాజకీయ కోణంతో ఆలోచన చేయలేదు, పార్టీలు చూడలేదు, పేదరికమే గీటు రాయిగా పని చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని సంవత్సరాలు పరిపాలించినా 200 రూపాయిలు కంటే ఎక్కువ పెంచాలి అనే ఆలోచన రాలేదు, చేయలేదన్నారు. భారతదేశంలో కాంగ్రెస్ పరిపాలించే రాష్ట్రాల్లో కూడా పింఛన్ 600/- రూపాయలు కంటే ఎక్కువ ఇవ్వటం చేత కాలేదు కానీ, తెలంగాణ లో మాత్రం పింఛన్ 4000/- ఇస్తాము అని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మి మోస పోవద్దన్నారు. దివ్యాంగుల సోదరి సోదరులకు గృహలక్ష్మి పథకంలో కూడా ముందు మీకే ప్రాధాన్యత కల్పించాలని, మీకు రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. పెళ్లిళ్ళు చేసుకునే నిరుపేదలకు రూ,, 1,00,116/- లక్షా నోట పదహారు రూపాయల కళ్యాణ లక్ష్మి ఇచ్చే గొప్ప ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఎలక్షన్ లు వచ్చినప్పుడే రంగురంగుల కండువాలు వేసుకొని మీ ముందుకు వచ్చే సీజనల్ నాయకుల మాటలు నమ్మితే అభివృద్ధి కుంటుబడుతుందన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి మీ గ్రామాల్లోని మీ ఇంటి ముందు సాక్ష్యంగా ఉన్నది. కేసీఆర్ అభ్యర్థులుగా మేము మీ కళ్ళ ముందే ఉన్నాము. మీ కష్ట సుఖాల్లో అన్ని వేళలా మీకు అందుబాటులో ఉంటూ మీ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా మెలిగే, కేసీఆర్ అభ్యర్థిగా మేము కావాలా...! అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పి, ఎన్నికల తరువాత కనుమరుగయ్యే సీజనల్ నాయకులు కావాలో విజ్ఞులైన నియోజకవర్గ ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గత పాలకుల స్ఫూర్తితో అభివృద్ధిలో సత్తుపల్లి నియోజవర్గాన్ని జిల్లా, రాష్ట్రం లోనే ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చేశామని ఇది మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవెల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్ బాబు , బిఆర్యేస్ అధ్యక్షులు పాలేపు రామారావు,పెదకంటి రామకృష్ణ,రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ లక్కినెని రఘు,రైతు సమన్వయ కమిటీ సభ్యులు పసుమర్తి చందర్ రావు , కాటమనేనీ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ చైర్మన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**ఇల్లందు, ఆగస్టు 27 (మనం న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని 14, 16,11 వ వార్డు ల్లో కోరం కనకయ్య గడప గడపకూ పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు..బీ.ఆర్.ఎస్ పార్టీ విధి విధానాలను వ్యతిరేకిస్తున్న 16వ వార్డు నందు 25 కుటుంబాలకు చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య కాంగ్రెస్పార్టీలోకి ఆహ్వానించారు...ఈ కార్యక్రమంలో వారివెంట పట్టణ అధ్యక్షుడు దొడ్డాడానియేలు,పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాఫర్,ఎస్టీ సెల్ నాగరాజు,ఐ.ఎన్.టి.యూ.సీ మహబూబ్,సీనియర్ నాయకులు జీ.వీ భద్రం, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం , చిల్లా శ్రీనివాసరావు,గొడుగు వేణు, గండె సదానందం,భోగి నంద కిషోర్, నెల్లూరిసైదులు ,వెంకటనారాయణ, ఇమామ్,జగన్నాధం,బచ్చల వెంకన్న ,రాంచందర్,మహిళా నాయకురాళ్ళు నిర్మల,పద్మ,విజయ,సుజాత,పత్తిస్వప్న,స్వరూప,చుంచమ్మ,శారదా,సరస్వతి,స్వాతి,చుక్కమ్మ,పద్మ, ఫిరోజ్, సందీప్,రమేష్,కుక్కల వెంకటేశ్వర్లు,పెద్దినేని హరినాథ్ బాబు,,మండల రాము,తాటి బిక్షం,కాకాటి భార్గవ్, ఆముదాల ప్రసాద్, గుగ్లోత్ నాగార్జున,రావూరి సతీష్,ప్రసన్న కుమార్ యాదవ్,శివరాత్రి ఎల్లయ్య ,శెట్టి రవి,పత్తి రంజిత్,పాయం ఆంజనేయులు,కౌషిక్,సప్పిడి ప్రవీణ్, కమల్,బల్లెం సాల్మన్, తదితరులు పాల్గొన్నారు...

# సింగరేణి సంస్థ లో ప్రోగ్రామర్ ట్రైనీ (ఐటి) -ఈ1 గ్రేడ్ పోస్ట్ ల భర్తీకి రాత పరీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 27 (మనం ప్రతినిధి) :** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ప్రోగ్రామర్ ట్రైనీ(ఐటి) -ఈ1 గ్రేడ్ పోస్ట్ లను ఇంటర్నల్ అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో సింగరేణి యాజమాన్యం వ్రాత పరీక్ష నిర్వహించింది. మొత్తం '4' ఖాళీలకు గాను అర్హులయిన '532' అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '477' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించారు. సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె. బసవయ్య పర్యవేక్షించారు. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె. బసవయ్య, జిఎం విజిలెన్స్ (ఈ అండ్ ఎం) కే.ప్రసాద రావు, జిఎం(సెక్యూరిటీ) బి.ఆర్.దీక్షితులు, జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, చీఫ్ సెక్యూరిటీ సిహెచ్. శశి ధర రాజు, డిజిఎం పర్సనల్ లు ధన్ పాల్ శ్రీనివాస్, పి.వేణు గోపాల రావు, విజిలెన్స్ ఆఫీసర్లు రాజేందర్ రెడ్డి, బి.వి.చలపతి రావు, ఎన్.మేనేజర్ ఐటి చంద్రశేఖర్, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, సీనియర్ పిఓ కే.సంతోష్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శారద, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



## సమాజం కోసం పని చేస్తూ ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తులు ధన్యులు

### పివి శ్రీనివాస్ సంస్మరణ సభలో వక్తలు

**భద్రాచలం, ఆగస్టు 25( మనం న్యూస్ ) :** సమాజం కోసం పనిచేస్తూ ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తుల జన్మలే ధన్యమైనవని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. ప్రజల కోసం పనిచేస్తూ వారి సమస్యలకు విరుగుడులను కనిపెట్టడమే సామాజిక కార్యకర్తలు చేయవలసిన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. భద్రాచలంలో ఆదివారం కేకే ఫంక్షన్ హాల్లో జరిగిన జర్నలిస్ట్ పివి శ్రీనివాస్ సంస్మరణ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని జూలూరు ప్రసంగించారు.అట్టడుగు వర్గాలకు చెందిన పీవీ శ్రీనివాస్ అంచలంచలుగా ఎదిగి నవ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగారని తెలిపారు. శ్రీనివాస్ సమాజం కోసం పని చేసారు.తన జీవితాంతం కష్ట జీవుల పక్షాన నిలిచాడని జూలూరు అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ వేణుమాధవ్ మాట్లాడుతూ ప్రజాసాహిత్యాన్ని ముద్రించటంలో, ప్రజల వద్దకు చేరువ చేయటంలో పీవీ శ్రీనివాస్ కృషి మరువలేనిదని అన్నారు.ఈ సభలో టి. జగన్ మోహన్ జర్నలిస్టు, కోయ చంద్రమోహన్ తెలంగాణ బుక్ ట్రస్ట్ కార్యదర్శి, ప్రొఫెసర్ నారా కిషోర్,బి. రాజు యు.టి.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి, జర్నలిస్ట్ వై. జె. రాంబాబు,యం.బాలకాశి సీఐటీయూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు, సింగు నరసింహారావు సి.పి.ఐ. సీనియర్ నాయకులు, నవతెలంగాణ ఖమ్మం మేనేజర్ జావెద్, అడ్వకేట్ చైతన్య, భద్రాచలం మాజీ జడ్పీటీసీ శరత్, శ్రీనివాస్ సతీమణి స్వర్ణ జ్యోతి, వారి మిత్రులు రమేష్, సింగు మురళి, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతం

### 525 మందికి వైద్య పరీక్షలు



**నేలకొండపల్లి, ఆగస్టు 27(మనం న్యూస్) :** గత రెండు రోజులుగా నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ, సిపిఎం మండల కమిటీ, భక్త రామదాసు విద్వత్ కళా పీఠం, వాసవి క్లబ్, సత్యసాయి సేవా సంఘం, గ్రామ పెద్దల సహకారంతో బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వారిచే ఆదివారం నిర్వహించిన క్యాన్సర్ పై అవగాహన ముందస్తు నిర్ధారణ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. ఈ వైద్య శిబిరానికి మొదటి రోజు శనివారం 210 మంది, రెండవ రోజు 215 మంది ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సుధాకర్ కుమార్, డాక్టర్ రవిశంకర్, డాక్టర్ ప్రదిప్, డాక్టర్ శ్రావణ్ కుమారి, డాక్టర్ సులోచన లు రోగులను పరీక్షించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరం నిర్వహణ పట్ల అక్కడకు హాజరైన ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల సరైన అవగాహన లేకపోవడంతో సకాలంలో ముందస్తు వైద్య చికిత్సలు అందక ఎంతో మంది ప్రజలు మరణిస్తున్నారన్నారు. క్యాన్సర్ ముదిరి పరిస్థితి విషమించిన అనంతరం కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య ఖర్చులు భరించలేక అనేక మంది రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముందస్తు అవగాహన, వ్యాధి నిర్ధారణ ద్వారా వైద్య ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు జీవిత కాలాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. వైద్య శిబిరానికి మండల పీహెచ్ వైద్యులు, సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ సహకారాన్ని అందించారు. ఈ వైద్య శిబిరంలో మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, వల్లంచెట్ల భాస్కరరావు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, ఎలమద్ది లెనిన్, కోశాధికారి తెలగొర్ల చిన్న వీరస్వామి, భక్త రామదాసు విద్యుత్ కళా పీఠం అధ్యక్షులు సాదు రాధాకృష్ణమూర్తి, వడ్డే నాగేశ్వరరావు, భాగం కిషన్ రావు తదితరులు తమ సహాయ సహకారాలను అందించారు.

## మహిళలే దేశానికి శ్రీరామరక్ష

### తెలంగాణలో మహిళా మణులకు ప్రాధాన్యం

### రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పెద్దవంగర, ఆగస్టు 27, (మనం న్యూస్):** దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఆదివారం శ్రీ తులసి మండల సమాఖ్య ఏడవ వార్షిక మహాసభకు అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు, బతుకమ్మలతో ర్యాలీగా స్వాగత పలికారు . మహిళ సంఘాల సభ్యులకు రూ.2 కోట్లు శ్రీనిధి, రు. 7 కోట్లు బ్యాంక్ లింకేజి ద్వారా చెక్కును మంత్రి అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి నెంబర్వన్గా నిలిచాయన్నారు. మహిళల సురక్షణ సాధికారత స్వావలంబన సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.గత పాలకులు మహిళలను పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. అన్ని రంగాల్లో వారికి ప్రాధాన్యం పెరిగిందన్నారు. తెలంగాణలో అన్ని స్థాయిల పోస్టుల్లో మహిళా ఉద్యోగులే ఎక్కువగా ఉన్నారన్నారు. మహిళలు అర్థికంగా బలపడితే ఆయా కుంటుంబాలు బాగుపడుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు ఇస్తూ పెద్దన్నగా ఆదుకుంటోదన్నారు. గతంలో మహిళా రిజర్వేషన్



తకువ ఉండేదని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలువడం గర్వకారణమన్నారు. మహిళలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తుచేశారు. మహిళలకు గొప్పగా తమ రంగాల్లో రాణిస్తున్నారని మంత్రి పేరొన్నారు. గతంలో కరువుకాటకాలతో ఇబ్బంది పడుతూ మహిళలు తాగు నీటికి బిందెలు పట్టుకొని వెళ్లేవారని, ఇప్పుడు సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించి, మహిళల కష్టాలు తీర్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈదురు రాజేశ్వరి, సర్పంచ్ లక్ష్మిరామచంద్రయ్య శర్మ, శోభ, చిలకమ్మ, మంజుల, తారపూలాసింగ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సబితావెంకన్న, ఏపీడీ వెంకట్, ఎపియం నరేంద్ర కుమార్, సిసిలు, సిఏలు, మహిళలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో ఆర్ఎస్పీటి ఎల్లప్పుడూ ముందంజ

**తొర్రూర్, ఆగస్టు 27 (మనం న్యూస్):** పేద రెడ్డి రైతులను గుర్తించి వారికి తగిన విధాలుగా సేవా కార్యక్రమాలు అందించడంలో రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ ( ఆర్ఎస్పిటి) ఎల్లప్పుడూ ముందుంటుందని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు హనుమాన్ల దేవేందర్ రెడ్డి తెలిపారు. సంగం అర్ధవార్షిక సమావేశాన్ని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 1,50,000 విలువ చేసే తార్పాలిన్లను వందమంది పేద రెడ్డి రైతులకు ఉచితంగా అందించారు.

అనంతరం సంఘం అధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి ముద్దం విక్రమ్ రెడ్డి, కోశాధికారి కొండం నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి తోపాటు సంఘం ప్రతినిధులు మిరియాల సతీష్ రెడ్డి ఉపేందర్ రెడ్డి అచ్చిరెడ్డి వెంకటరెడ్డి, అనంతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వానికి నూకలు చెల్లియన్...

(మొదటి పేజీ తరువాయి)

బిజెపి సిఎం భద్రాచలానికి వెళ్లి స్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. ఎంఐఎం చేతిలో స్టీరింగ్ ఉన్న కారు మనకు కావాలా అని ప్రశ్నించారు. తెలంగాణ విమోచనకు పోరాడిన స్వాతంత్ర్య యోధులకు నివాళులర్పిస్తున్నాని తెలిపారు. తెలంగాణ అమరుల కలలను కల్లలు చేశారు. కేసీఆర్, బిజెపి ఏకమవుతాయని ఖర్గే అబద్ధాలు చెబుతున్నారు. కేసీఆర్ పక్కన ఓవైసీ ఉన్నారన్న సంగతి అందరికీ తెలుసునని, వాళ్లతో బిజెపి కలిసే ప్రసక్తే లేదని అన్నారు. ఓవైసీ వైపు బిజెపి వెళ్తుందా అని సభికులను ప్రశ్నించారు. రైతు, దళిత, మహిళా వ్యతిరేక కేసీఆర్ ప్రభుత్వన్ని కూకటివేళ్లతో సాగనంపాలని అమిత్ షా పేర్కొన్నారు. తొలుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని దండగ చేసే పనిలో కేసిఆర్ ఉన్నట్లు పేర్కొన్నారు. రైతు ఆత్మహత్యలో 70 శాతం కౌలు రైతులే ఉన్నారన్నారు. ధరణితో రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఉచిత ఎరువులు ఇస్తానని మోసం చేశారన్నారు. రైతుకు భరోసా కల్పించేందుకు బిజెపి సభ నిర్వహించిందన్నారు. పంటల భీమా పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. రైతుల పక్షాన బిజెపి నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

**హోం మంత్రికి ఘనస్వాగతం**

ఖమ్మం సభకు చేరుకున్న హోంమంత్రి అమిత్‌షాకు బిజెపి శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. భారీ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బాణం ఎక్కుపెట్టి సభికులాను అమిత్‌షా ఉత్సాహపరిచారు. ఈ సభతో బిజెపి ఎన్నికల శంఖం పూరించినట్లుగా కనిపిస్తోంది. ఈ సభలో ఎంఎల్ఏ ఈటెల రాజేందర్, జాతీయ నాయకులు లక్ష్మణ్, మాజీ ఎంఎల్సి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిదాలు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సిహెచ్. స్వామి, రామకృష్ణ, ఎన్నికల డిటి సంపత్, అధికారులు తదితరులు వున్నారు.

**వసతి గృహ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి**

వసతి గృహ విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ నయాబజార్ బిసి బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలను వసతి, మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో గదులు పరిశీలించారు. ఎన్ని టాయిలెట్ బ్లాకులు ఉన్నవి పరిశీలించి, పిల్లలకు సరిపోవునంతగా లేవని, టాయిలెట్ బ్లాకు నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పిల్లలు ఏ పాఠశాలలో చదువుతున్నది, ట్యూటర్, పిల్లల చదువు విషయమై అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ తరగతులు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని, ఆవరణలో నీరు నిల్వ కుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సహాయ బిసి సంక్షేమ అధికారి ఈదయ్య, వసతిగృహం సంక్షేమ అధికారి వెంకటేశ్వర రావు, అధికారులు తదితరులు ఉన్నారు.

# దేశ గమనాన్ని మార్చడంలో అంబేద్కర్ పాత్ర ఎనలేనిది



**తొర్రూర్ ఆగస్టు 27 (మనం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాతగా, దేశ గమనాన్ని మార్చడంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోషించిన పాత్ర ఎనలేనిదని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ భావజాల వ్యాప్తి పై మండల స్థాయి సదస్సు నిర్వహించారు. మండల అధ్యక్షులు రాయిశెట్టి యాకేందర్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు లు కీలక ఉపన్యాసాలు చేశారు. అంతకుముందు పట్టణంలోని జాతీయ రహదారిపై నీలి జెండాలతో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....కష్టంతో కూడుకున్న ఎంతటి సుధీర్ఘమైన ప్రయాణమైనా చిత్తశుద్ధితో, పట్టుదలతో కొనసాగిస్తే కచ్చితంగా గమ్యాన్ని చేరుకుంటామని, ఈ క్రమంలో ఎదురయ్యే అడ్డంకులను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలనే తాత్వికతకు అంబేద్కర్ జీవితమే నిదర్శనమని పేర్కొన్నారు. వర్ణం, కులం పేరుతో వివక్ష, అంటరానితనాన్ని చిన్నతనం నుంచే ఎదుర్కొన్నా.. ఏనాడూ వెనకడుగు వేయని ధీరోదాత్తుడు అంబేద్కర్ అని వెల్లడించారు. సమాజంలో నెలకొన్న అజ్ఞానం, అంధకారాలను చీల్చుకుంటూ జ్ఞానపు వెలుగులు విరజిమ్మిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రజాస్వామ్యం, వర్ణ నిర్మూలన, అంటరానితనం, మత మార్పిడులు, స్త్రీల హక్కులు, మతం, ఆర్థిక సంస్కరణలు, చరిత్ర, ఆర్థిక వ్యవస్థతో పాటు అనేక అంశాలపై ఆయన చేసిన రచనలు, ప్రసంగాలు, విమర్శలు యావత్ ప్రపంచాన్ని ఆలోచింపజేశాయని అన్నారు. అసమానతలు లేని ఆధునిక భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు, సమస్త వ్యవస్థల్లో సమాన హక్కుల కోసం జీవితకాలం పరితపించిన ఆదర్శమూర్తి అంబేడ్కర్ అన్నారు. రాష్ట్రంలోని సబ్బండ కులాలు, మహిళలు, పేద వర్గాలు, అందరికీ అన్ని రకాలుగా ఆసరాను అందిస్తూ అంబేద్కర్ ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. అంబేద్కర్ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో, మహనీయుని ఆశయాలను కొనసాగించడంలో అంబేద్కర్ యువజన సంఘం ముందు వరసలో నిలుస్తుందని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవితం నుంచి స్ఫూర్తిని పొందాలని, రాజ్యాంగాన్ని చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు, జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, మందుల కృష్ణమూర్తి, నాయకులు కమటం మహేష్, బందు నారాయణ దళితరత్న సోమారపు ఐలయ్య రాయిశెట్టి ఉపేందర్, వేర్పుల రమేష్ , మంగళపల్లి సుధాకర్, ధర్మారపు నాగయ్య, పసులాది వెంకన్న, గిద్దె మహేష్, డొనుక సైదులు, తలారి అశోక్, గద్దల శ్రీకాంత్, మహంకాళి సాయి మల్లు, మంగళపల్లి నాగరాజు, బాలాజీ, వెంకటేష్, దయాకర్, చంటి, మురళి, అనిల్, శ్రీకాంత్, రాజు, ప్రశాంత్, రవి, యాకన్నా, అంబెద్కర్ వాదులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం...పరిమలించింది

## మతిస్థిమితం లేని వ్యక్తి సపర్యలు

## – దంతాలపల్లి స్థానికులు నెల్లూరి రవి,దాసరి సత్తయ్య



**దంతాలపల్లి, ఆగస్టు27(మనం న్యూస్):** మండల కేంద్రం మతిస్థిమితం లేక తీరుగుతున్న ఒక వ్యక్తికి శుభ్రంగా సబ్బుతో స్థానం చేపించి బట్టలను వేసి మానవత్వం ను చాటుకున్న దంతాలపల్లి స్థానికులు దాసరి సత్తయ్య,నెల్లూరి రవి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బట్టలు సరిగా లేక గోరమైన స్థితిలో తిరుగుతున్న వ్యక్తిని చూసి మనసు చెలించిందని అన్నారు, ఇప్పుడే కాదు పలుమార్లు నెత్తి కత్తె రించి కొత్తబట్టలు కుడావేశామని అన్నారు, కడుపునిండా భోజనం పెట్టించినప్పటికి,మళ్ళీ అలాగే తయారూ అవుతున్నడని బాధపడ్డారు,ఎవరుకన్న బిడ్డాడో జీవితాం ఇలా అయిందని వాపోయారుసచ్చినప్పుడు ఏది మనవెంట రాదు,మంచితనం తప్ప బ్రతికున్న కొద్దీ రోజులైనా ఇలాంటి వారికొరకు సేవ చెయ్యాలని ప్రజలకు తెలియజేసారు,ఈ మానవతా దృక్పధం చూసిన చూపరులు వారిని అభినందించారు సొంత ఇంటి వారినే పట్టించుకోని ఈ రోజుల్లో ఇలాంటి వారికి సేవా చెయ్యడం గొప్ప విషయమని అభినొాదనలు కురిపించారు

# యువకులు డ్రైవింగ్ లైసెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలి



**తొర్రూర్ ఆగస్టు 27 (మనం న్యూస్):** ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ను గ్రామాల్లోని యువకులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు చిదురాల చంద్రయ్య అన్నారు ఆదివారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో ఉచిత లైసెన్సులు ఇవ్వడం జరిగింది లైసెన్సులు పొందిన వారు 30 రోజుల్లోపు ఒరిజినల్ కార్డు వస్తుందని అప్పటిదాకా ఈ లైసెన్స్ ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూర్గుల సరోజన వెంకన్న, గ్రామ టిఆర్ఎస్ నాయకులు తండా కిష్టయ్య ,ఎంపిటిసి వేల్పుగొండ అలివేలు సోమన్న, మనోజ్, కిషోర్, బూర్గుల వెంకటయ్య, సంద్ర రాములు, ఏల్పుగొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

## లైసెన్స్ బండి కాగితాలు లేకుండా బండి నడిపితే కేసు నమోదు

## ఎస్ఐ బానోత్ వెంకన్న

**గార్ల, ఆగస్టు 27(మనం న్యూస్):** యువత మద్యానికి మత్తు పదార్థాలకు దూరంగ ఉండాలని ఆదివారంనాడు గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న అన్నారు. యువత సారా, గంజాయి , మద్యానికి బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని యువత తమ భవిష్యత్తును కుంటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని మద్యానికి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.తల్లిదండ్రులు మైనర్లకు బైక్ లు ఇవ్వొద్దని బండి కాగితాలు లైసెన్స్ లేకుండ వాహనాలు నడిపితే బండి సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని మద్యం తాగి వాహనాలు నడపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు. వచ్చే నెలలో వినాయక చవితి ఉన్నందున నిర్వహకులు పది రోజుల ముందగానే పోలీస్ స్టేషన్ లో అనుమతి తీసుకోవాలని ఎస్ఐ వెంకన్న కోరారు.

# మండల విద్యాధికారిపై విచారణ చేపట్టాలి

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఎంఇఓ



**మరిపెడ, ఆగస్టు 27(మనం న్యూస్):** మరిపెడ మండల విద్యాధికారిగా పని చేస్తున్న పూల్ చంద్ మండల విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని, ఒక సంఘానికి కొమ్ముకాస్తు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని టీఎస్ యూటీఎఫ్ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గోవర్ధన్, ప్రభాకర్ లు ఆరోపించారు. ఆదివారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మరిపెడ మండల విద్యాశాఖాధికారి పూల్ చంద్ కొన్నెళ్లుగా ఎమ్మార్సీ నిధులను దుర్వినియోగం చేశారని, భవనం లో కనీస సదుపాయాలు లేవని ఆరోపిస్తు నిధుల వినియోగం పై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలన్నారు. కో– ఆర్డినేషన్ మీటింగ్ ను తూ తూ మంత్రంగా జరిపి టీఎస్ యూటిఎఫ్ సంఘ నాయకులను అవహేళన పరిచి అక్రమ డిప్యూటేషన్ల కు తెర లేపారని ఓరల్ డిప్యూటేషన్లతో పేరుతో విద్యావ్యవస్థను తప్పు పట్టిస్తున్నారని, కొందరు ఉపాధ్యాయులు మెడికల్ తదితర సెలవులు వాడుకున్నప్పటికి అవి వారి సేవా గ్రంథాల్లో నమోదు కావటం లేదని, కొందరు అర్హత లేని ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులను ఇష్టారాజ్యంగా మంజూరు చేశారని ఆరోపించారు. కొందరు ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్ళకుండా, బయోమెట్రిక్ వేయకుండగానే ఫోర్జరి సంతకాలతో జీతం పొందుతున్నారని. ఇవన్ని తెలిసిన కూడా ఎంఈవో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మరిపెడల మండల ఎంఆర్ సి నిధుల వినియోగం, అక్రమ ఓరల్ డిప్యూటేషన్లు, ఇష్టారాజ్యంగా ఇచ్చిన పలు ప్రొసీడింగ్ లపై ఉన్నతాధికారుల తో విచారణ జరిపిస్తే మరిన్ని నిజాలు వెలుగుచూస్తాయన్నారు. ఇప్పటికైనా ఎం ఈ ఓ సరియైన పద్దతి అలవరచుకోవాలని లేనిచో జరగబోయే పరిణామాలకు ఎం ఈ ఓ భాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

# జర్నలిస్ట్ కాషయ్యకు మలోత్ నెహ్రూ నాయక్ పరామర్శ



**దంతాలపల్లి, ఆగస్టు27 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి నర్సింహులపేట మండల సీనియర్ రిపోర్టర్ గా గత 30 సంవత్సరాలుగా పని చేస్తూ అందరికీ సుపరిచితులైన జర్నలిస్ట్ భూపతి కాశయ్య గత కొన్ని రోజుల క్రితం తన కుడి కాలికి ఇన్ఫెక్షన్ అవ్వడంతో మహబూబాద్ ఆసుపత్రిలో చికిత్సచేసుకున్న నేపథ్యంలో ఇంటికి తిరిగి వచ్చారన్న విషయం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు నెహ్రూ నాయక్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు మేము అండగా ఉంటామని ధైర్యాన్నిచ్చి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు వారి వెంట జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెరుగు సత్య నారాయణ.చిన్న గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిక్కు నాయక్ తది తరులున్నారు అనంతరం జర్నలిస్ట్ కాశ య్యా కష్టకాలంలో వచ్చి పరామర్శించి మనోధైర్యాన్ని నింపిన నెహ్రూ నాయక్ కి కృతజ్ఞతలు తెలిపాడు

# నిరుపేద టైలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**మహబూబాబాద్, ఆగస్టు 26 (మనం న్యూస్) :** మహబూబాబాద్ పట్టణంలోని పాత బజారుకు చెందిన నిరుపేద టైలర్ బాయిని వెంకన్న కుటుంబానికి ఉషోదయ వాకర్స్ సభ్యులు తమకు తోచిన సహాయాన్ని సేకరించి రూపాయలు 31, 753 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిలు పాల బిందెల మల్లయ్య ఆకుల సాంబయ్య గౌరవ అధ్యక్షులు బోనగిరి రవీంద్ర గుప్త ఉపాధ్యక్షులు దాసరి ప్రసాద్ కార్యదర్శి కన్నా అశోక్ బాబు కార్యనిర్వాహక కార్యదర్శి కాపరబోయిన శ్రీనివాస్ కార్యదర్శి వర్గ సభ్యులు అప్పట్లో వెంకన్న ఆవారి రంగన్న వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.